# తల్లి తండ్రులకు లేక సంరక్షకునికి సూచనలు

- మీ అబ్బాయి/అమ్మాయి కళాశాల/విశ్వవిద్యాలయ నియమనిబంధనలకు లోబడి ప్రవర్తించే బాధ్యత మీరే స్వీకరించాలి. నియమనిబంధనలు ఉల్లంఘించినచో క్రమశిక్షణా చర్య తీసుకొనబడును.
- కళాశాల/విశ్వవిద్యాలయ పునఃప్రారంభ దినమున ఫీజు చెల్లించవలయును. లేని యెడల మొదటి పదిహేను దినముల వరకు రోజుకు రూ॥ 100/- చొ॥న జరిమానాతో ఫీజు చెల్లించవచ్చును. అప్పటికీ చెల్లించని యెడల హాజరు పట్టీ నుండి పేరు తొలగించబడును.
- ఒకసారి కళాశాల హాజరు పట్టీ నుండి పేరు తొలగించబడిన యెడల తిరిగి పేరు నమోదు చేయుటకు సంబంధిత కళాశాల అధికారుల ఆమోదము తప్పనిసరి.
- చిరునామా లేక ఫోన్ నంబరు మారిన యెడల కళాశాల ప్రధానాచార్యుల వారి కార్యాలయానికి వ్రాత పూర్వకముగా తెలియజేయవలయులను.
- విద్యార్థులచే నడుపబడు కార్లు ప్రాంగణము లోపలికి అనుమతించబడవు. ద్విచక్ర వాహనములను నిర్దేశించిన పార్కింగ్ స్థలములోనే నిలుపవలయును.
- కళాశాల ప్రాంగణములో సెల్‌ఫోనులు వాడుట నిషిద్ధము.
- ఏ విధమైన చెడు ప్రవర్తన - ముఖ్యముగా ఇతర/జూనియర్ విద్యార్థులను శారీరకముగా/మానసికముగా హింసించిన యెడల కళాశాల యాజమాన్యము మరియు పోలీసు శాఖవారు చట్టపరమైన చర్య తీసుకొనగలరు.
- విద్యార్థుల తల్లితండ్రులు పిల్లల యొక్క హాజరు మరియు విద్యా విషయక పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించుకొని తగు చర్యలు తీసుకొనవలయును. ఈ విషయ నిమిత్తమై శాఖాధిపతినిగాని/ప్రధానాచార్యుల వారిని గాని కలువగలరు.
- హాజరు బాగా తగ్గిన యెడల ఆయా విద్యార్థి తల్లిదండ్రులకు తెలియజేయబడును. దీనిపై మీరు వెంటనే స్పందించి తగు నివారణా చర్యలు తీసుకొనవలయును. లేని యెడల ఎట్టి పరిస్థితులలోను అర్ధ/సంవత్సరాంతమున ఏ రకమైన విన్నపములు స్వీకరించబడవు. అట్టి విద్యార్థులు పై తరగతి చదువుటకు అనర్హులు.
- ఏదైనా సరిఅయిన/సమర్ధనీయమైన కారణముల వల్ల విద్యార్థి తరగతులకు హాజరు కాని పక్షములో సెలవు పత్రమును తగు సాక్ష్యములతో (ఉదాహరణకు వైద్యుని అనారోగ్య ధ్రువీకరణ పత్రము) వెంటనే సంబంధిత అధికారులకు సమర్పించవలయును.
- సముద్రస్నానానికి వెళ్ళకూడదని మీ పిల్లలను హెచ్చరించ ప్రార్థన.